## ప్రశ్న:

### " 'క్రొత్త నిబంధన' ప్రవచనం యొక్క ప్రాముఖ్యత ఏమి?"

## జవాబు:

క్రీస్తు సంఘమును ఎదురు చూచిన పాత నిబంధన ప్రవచనాలను మనము ఆలోచించుచుండగా, "క్రొత్త నిబంధనను" గూర్చిన ప్రవచనము మన ప్రత్యేకమైన శ్రద్ధకు పాత్రయైయున్నది. మోషే యొక్క పాత నిబంధనకును, క్రీస్తు ప్రభువు యొక్క క్రొత్త నిబంధనకును మధ్య అనేకమైన వ్యత్యాసాలున్నాయి. ఒకే దేవుడే రెండింటికి కర్తయైయున్నా, పాత నిబంధనలోనుండి క్రొత్త నిబంధన కొనసాగింపబడింది.

సీనాయి వద్ద మోషే నిబంధన ఆరంభమైన రమారమి తొమ్మిదివందల సంవత్సరాల తరువాత (క్రీ.పూ. c. 1446 B.C.), యింకా ఆరువందల సంవత్సరాల (క్రీ.పూ. c. 597 B.C.) తరువాత అది సిలువలో మేకులతో కొట్టబడుతుందని యుండగా (కొలస్సీ. 2:14), దేవుడు తన ప్రజలకు క్రొత్త నిబంధనను వాగ్దానం చేశాడు. అనాతోతులోని యాజకుడైన యిర్మీయా విప్లవాత్మకమైన ఈ ప్రవచనపు వర్తమానం యిచ్చేలా ఆయన ఆజ్ఞాపించాడు:

> –ఇదిగో నేను ఇశ్రాయేలువారితోను యూదావారితోను క్రొత్త నిబంధన చేయు దినములు వచ్చుచున్నవి; ఇదే యెహోవా వాక్కు. అది ఐగుప్తులోనుండి వారిని రప్పించుటకై నేను వారిని చెయ్యి పట్టుకొనిన దినమున, వారి పితరులతో నేను చేసిన నిబంధనవంటిది కాదు; నేను వారి పెనిమిటినైనను వారు ఆ నిబంధనను భంగము చేసికొనిరి; ఇదే యెహోవా వాక్కు. ఈ దినములైన తరువాత నేను ఇశ్రాయేలువారితోను యూదావారితోను చేయబోవు నిబంధన యిదే, వారి మనస్సులలో నా ధర్మవిధి ఉంచెదను, వారి హృదయముమీద దాని వ్రాసెదను; యెహోవా వాక్కు ఇదే. నేను వారికి దేవుడనైయుందును వారు నాకు జనులగుదురు; వారు మరి ఎన్నడును – యెహోవానుగూర్చి బోధనొందుదము అని తమ పొరుగువారికిగాని తమ సహోదరులకుగాని ఉపదేశము చేయరు; నేను వారి దోషములను క్షమించి వారి పాపములను ఇక నెన్నడును జ్ఞాపకము చేసికొనను గనుక అల్పులేమి ఘనులేమి అందరును నన్నెరుగుదురు; ఇదే యెహోవా వాక్కు (యిర్మీయా 31:31–34).

నాలుగు విధాలైన క్రొత్తదనం ఈ క్రొత్త నిబంధన[1] లేక చట్టానికి ఉంది: 1) అది హృదయమందు వ్రాయబడేది (33b వ.), 2) దేవునికిని తన ప్రజలకును మధ్య వ్యక్తిగత బాంధవ్యాన్ని ఫలింపజేస్తుంది (33c వ.), 3) అది యెహోవా (దేవుని) ఎరిగిన జనులతోనే

చేయబడుతోంది (34a వ.), మరియు 4) అది సంపూర్ణమైన పాపక్షమాపణను ప్రకటిస్తుంది (34b వ.).

## హృదయమందు-వ్రాయబడిన నిబంధన

పాత నిబంధన గ్రంథమందు వ్రాయబడింది, ఐగుప్తు కాగితం మీద (papyrus bark) ను, మరియు రాతిపలకలమీద వ్రాయబడింది (నిర్గమ. 24:4–7, 12; 34:28). దానికి భిన్నంగా, క్రొత్త నిబంధన మనుష్యుల హృదయాలమీద వ్రాయబడుతుంది. పాత నిబంధన బాహ్యంగా వ్రాయబడింది, కాని, క్రొత్త నిబంధన ఆంతర్యములో వ్రాయబడుతుంది. ఒకటి వెలుపటిది, రెండవది లోపలిది. మొదటిది భౌతికమైనది, రెండవది ఆత్మసంబంధమైనది. మొదటిది దృశ్యమైనది, రెండవది అదృశ్యమైనదియునై ఉన్నది.

అనాలోచనగా "స్కూల్‌జోన్‌లో గంటకు 35 మైళ్ల వేగంతో తోలిన" ఒక మోటరిస్ట్‌చే ఒకని హృదయం మీద ఎలా వ్రాయబడిందనే విషయం ఉదహరించబడింది. ఆకస్మికంగా, నిలిచియున్న రెండు కార్ల మధ్య గుండా చిన్న కుర్రవాడు వీధిలోనికి పరుగెత్తుకొంటూ వచ్చాడు. కారు నడిపేవాడు పెద్దగా శబ్దం చేశాడు, గిర్రున అటుయిటు త్రిప్పాడు, అతడు కారును ఆపేసరికి అది పిల్లవానిని తాకింది! ఆ కారు నడిపినవానికి చెమట్లు పట్టేశాయి. ఆ చిన్నబిడ్డను చంపునంతగా దగ్గరకు వచ్చాడు! అక్కడనుండి "స్కూల్ జోన్ – గంటకు 15 మైళ్లు" జాగ్రత్తగా మెల్లగా కారు నడపాలనే విషయం తన హృదయంలోనే వ్రాయబడింది.

### "క్రొత్త నిబంధన" అనేది క్రొత్త ఒడంబడిక కాదు

"మన ప్రభువును రక్షకుడునైన వాని క్రొత్త నిబంధన" అని 27 పుస్తకాలు కలిపి ముద్రింపబడిన దానిని క్రొత్త నిబంధన అనడం పొరపాటు. ఈ 27 పుస్తకాలు అమూల్యమైనవి, అయితే క్రొత్త నిబంధన అనేవి అవి కాదు. అవి లేకుండ క్రొత్త నిబంధన అంటే ఏమో ఎవడూ తెలిసికోలేని మాట వాస్తవమే, కాని అవే క్రొత్త నిబంధన కాదు. ప్రభువైన యేసు పునరుత్థానం తరువాత వచ్చిన తొలి పెంతెకొస్తు దినాన, క్రొత్త నిబంధనకు ప్రారంభోత్సవం జరిగినప్పుడు, పాత నిబంధనలోవలె రక్తము ప్రజలమీదను గ్రంథంమీదను ప్రోక్షింపబడలేదు (హెబ్రీ. 9:19, 20 చూడు).

### పెంతెకొస్తు దినాన (జరిగిన) క్రొత్త నిబంధన

సీనాయి కొండవద్ద పరిశుద్ధపరచబడిన రచనకు భిన్నంగా, యెరూషలేములోని సీయోను పర్వతం వద్ద పెంతెకొస్తు దినాన పరిశుద్ధపరచబడిన హృదయాలపై వ్రాత వ్రాయబడింది. పరిశుద్ధాత్మ బయలుపరచిన మాటలు (అపొ. 2:4, 14, 22) పేతురు నోటనుండి రాగా విన్నవారు సంతోషంతో అంగీకరించారు (అపొ. 2:37, 41; KJV). ఆ దినాన మూడు వేలమంది హృదయాల మీద వ్రాయబడింది. ప్రభువైన యేసుయొక్క ఆధిపత్యం, మరియు ఆయనను సేవించడానికి జరిగిన సమర్పణ క్రొత్త నిబంధనలోనికి ప్రవేశించునట్లు వారు బాప్తిస్మము పొందినప్పుడు, వారి శరీరాలు జంతు రక్తంచే ప్రోక్షింపబడ లేదు గాని, క్రీస్తు రక్తంచే ఆత్మసంబంధంగా వారి హృదయాలు ప్రోక్షింపబడ్డాయి

(హెబ్రీ. 10:22; 12:24; 1 పేతురు 1:2). ఆ మూడు వేలమంది వాక్యాన్ని అంగీకరించారు – వెలుపల వ్రాయబడిన వాక్యం కాదు గాని, పేతురు ప్రకటించిన వర్తమానాన్ని వారు అంగీకరించారు. ఆ వర్తమానాన్ని వారు తమ హృదయాలలోనికి తీసుకొన్నారు. అది (క్రొత్త నిబంధన పేరున ఉన్న) ఇరవై ఏడు రచనల్లో తొలి రచన వ్రాయబడడానికి రమారమి 15 సంవత్సరాలకు ముందు, ఆ ఇరవై ఏడింటిలో చివరి పుస్తకం (ప్రకటన) వ్రాయడానికి రమారమి 66 సంవత్సరాలకు ముందు ఈ కార్యము జరిగింది (c. క్రీ.శ. 96). అయినప్పటికిని, ఆ మూడు వేలమంది తమ హృదయాలలో అంతరంగ సంబంధమైన వ్రాతను అనుభవించారు.

నిజంగా, ఆ రోజున మూడువేల నిబంధనలు చేయబడ్డాయి. ప్రభువైన యేసుతో, పేతురు యొక్క హెచ్చరికలకు లోబడిన వారిలో ప్రతి ఒక్కరు ఒడంబడికలో, ఒప్పందంలో ప్రవేశించారు. క్రీస్తును ప్రభువుగా అనుసరించడానికి ప్రతి ఒక్కరు వ్యక్తిగతమైన తీర్మానం చేసికొన్నారు, ఇతరులు ఎంత ఎక్కువమంది లేక ఎంత తక్కువమంది అలా జరిగించారో అనే నిమిత్తం లేకుండగనే! తక్కినవారెవరో అలా చేశారు గనుక తానును చేస్తున్నట్టు ఎవరూ విధేయులు కాలేదుగాని, ప్రభువైన యేసు తన హృదయంలో వ్రాసిన కారణాన ప్రతి ఒక్కరు విధేయత చూపారు. ఈ దృక్పథంలో, మూడు వేలమంది ఉన్నారు, వ్యక్తిగతమైన ఒప్పందాలుగాని, లేక ఒడంబడికలుగాని ఆ రోజున ముగించబడ్డాయి. అందులో ప్రతి ఒక్కటి, స్వతంత్రమయినది, అయినా ఆ మూడువేల ఒప్పందాలు అన్నీ చేరి ఒకే రకమైన ఒప్పందం.

**సిరాతో కాదు**

ఆ ఇరవై ఏడు రచనల కూర్పుగల క్రొత్త నిబంధన గ్రంథంయొక్క తొలి పేజీలో ఉన్న “మన ప్రభువును రక్షకుడునైన యేసు క్రీస్తు యొక్క క్రొత్త నిబంధన” అనే ప్రతిపాదనను పరిశుద్ధాత్మ వ్రాయించలేదు. ముద్రించేవాడు తప్పుగా ముద్రించాడు. రెండు నిబంధనలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని, అంటే ఆ నిబంధనలు ఎక్కడ వ్రాయబడ్డాయనే వ్యత్యాసాన్ని అతడు గుర్తించడంలేదు. మొదటి నిబంధన బాహ్యంగా గ్రంథం మీద వ్రాయబడిందని, రెండవది అంతరంగంలో హృదయాల మీద వ్రాయబడుతుందనే దైవ భావనను (తలంపును) ఎరుగకుండగనే కాంతిహీనంగా చేస్తున్నాడు. పాత నిబంధనలోని ముప్పైతొమ్మిది పుస్తకాలు, క్రొత్త నిబంధన యొక్క ఇరవైయేడు పుస్తకాలకు సమాంతరాలని, లేక అలాటివేనని – ప్రింటర్ యొక్క మాటలు జనులను తప్పుదారి పట్టిస్తాయి.

ముద్రికుల మాటలు 2 కొరింథీ. 3:3 చేత ఖండించబడతాయి: “రాతి పలకలమీద గాని సిరాతోగాని వ్రాయబడక, మెత్తని హృదయములు అను పలకలమీద జీవముగల దేవుని ఆత్మతో … వ్రాయబడిన పత్రికయైయున్నారు.” ఇరవై ఏడు పుస్తకాల సంపుటిగల లెదర్ బౌండ్ రచన సిరాతో వ్రాయబడిందే. అది ఉనికిలోనున్న అతి శ్రేష్ఠమైన వ్యత్యాసమై యున్నా, అది లేకుండ నేడు రక్షణ అసాధ్యమైయున్నా (యోహాను 6:63), క్రొత్త ఒడంబడిక అంటే అదికాదు. క్రొత్త ఒడంబడిక సిరాతో వ్రాయబడింది కాదు. కాని అది ఆత్మచే వ్రాయబడింది. పెంతెకొస్తు దినాన, పేతురు మాటలతో హృదయములు – అనే మెత్తని

పలకల మీద ఆత్మ వ్రాశాడు. అపొ. 2లో లూకాచే దాఖలు చేయబడిన పేతురు పలికిన మాటలద్వారా అదే పనిని నేడు ఆత్మ జరిగిస్తాడు.

కాగితం మీద కలంతో పరిశుద్ధాత్మ ఇరవైయేడు పుస్తకాలను వ్రాయించాడు, కాని అవి క్రొత్త నిబంధన కాదు. ఆ యిరవైయేడు పుస్తకాల్లో ఉన్న వర్తమానాన్ని చదివి, అంగీకరించి, వాటి ప్రకారం నడచినప్పుడు, క్రొత్త నిబంధన వర్తించినట్టు చెప్పబడుతుంది. ఆ ఇరవైయేడు పుస్తకాల్లోని సందేశాన్ని చదివి, అంగీకరించి, వాటి ప్రకారం జరిగించినప్పుడు, మెత్తని హృదయములనే పలకలమీద పరిశుద్ధాత్మయే వ్రాసినట్టు చెప్పడానికి వీలవుతుంది.

కాలమునకు తగిన వివాహపు వేడుకలో, పెండ్లికుమార్తె సమీపించి అందమైన, తెల్లని, లెదర్‌బౌండ్ బైబిలును తీసికొని వెళ్లే సమయంలో ప్రేక్షకులు ఉద్వేగంతో కూడి ఉంటారు. తరువాత ఆ బైబిలు మీద పెండ్లికుమార్తె పెండ్లికుమారుడు చేతులుంచినప్పుడు ఫోటోగ్రాఫర్ ఫోటో తీస్తాడు. ఆ జంట, “మన గృహానికి పునాది బైబిలు అయ్యుంటుందని” స్పష్టంగా చెప్పే భావమైయుంది. అయినా, బైబిలును ఆధారం చేసుకొని గృహాన్ని నిర్మించడం అనేది లెదర్ బైండ్ చేయబడ్డ ఇంకుతో వ్రాయబడిన దానికంటే ఎక్కువైనదే. ఆ గ్రంథంలో వ్రాయబడింది వారి హృదయాలమీద వ్రాయబడలేదు. వారి హనీమూన్‌కు ఆ బైబిలును తీసికొని పోయారు, కాని, వారు దాన్ని చదువలేదు, వారి యింటిలోని లివింగ్ రూములో ఆ బైబిలుకు విశాలమైన స్థలం యివ్వబడింది, అయితే, అది తెరువబడలేదు. కుటుంబ ప్రార్థన లేదు, యితర స్త్రీలతో ఆ యువకుడు ప్రేమలో పడ్డాడు, అతని భార్య విడాకులకు కేసు పెట్టింది. ఆ తెల్ల బైబిలు యింకా తన దాపుడు వస్తువులలో భద్రంగానే ఉంది, అది ఆనందానికి బదులు కన్నీటిని తెచ్చింది. బైబిలులోని సంగతులు హృదయంలో వ్రాయబడేవరకు అది శక్తిహీనమయ్యే ఉంటుంది. నిష్కపటమైన మంచి హృదయాలలో మాత్రమే వ్రాయబడిన దేవుని వాక్యము సజీవమై, చురుకుగలదై యుంటుంది (హెబ్రీ. 4:12; లూకా 8:15).

## వ్యక్తిగతమైన సంబంధ బాంధవ్యము

క్రొత్త పాత నిబంధనలకుగల వ్యత్యాసాల్లో మొదటిది, అవి ఎక్కడ వ్రాయబడ్డాయనేది. రెండవ వ్యత్యాసం, దేవునికిని ఆయన నిబంధన జనులకుగాను ఉండే బాంధవ్యం: “నేను వారి దేవుడనైయుందును వారు నాకు జనులైయుందురు” (యిర్మీయా 31:33c). పరలోకపు తండ్రి, సృష్టి ఆరంభమునుండి కూడా, తనకును, తన స్వరూపమందు చేయబడిన వారికిని మధ్య వ్యక్తిగత సహవాసం ఉండాలని నిరంతరం కోరుకొంటున్నాడు. దేవుడు దీనిని ఏదెనులో కోరుకున్నాడు, మానవ పాపం అసాధ్యపరచునంతవరకు కొనసాగించాడు. అప్పటినుండి, కేవలం బహు కొద్దిమంది మాత్రమే సన్నిహితమైన బాంధవ్యాన్ని అనుభవించారు. అలాటి మినహాయింపులలో హనోకును ఉదాహరణగా చూడవచ్చు. కనీసం మూడు వందల సంవత్సరాలు అతడు దేవునితో నడిచాడు (ఆది. 5:22) – ఏదెను తోటలో ఆదాము నడిచినట్టు భౌతికంగా కాదు, కాని, ఆత్మసంబంధమైన సహవాసములో తమ దేవునితో దినచర్యలో సన్నిహిత సహవాస బంధంకలిగి సంతుష్టిగా కొనసాగే (సమూయేలు, యోసేపు, దావీదు, దానియేలు వంటి) ఇతరులు కూడా ఉన్నారు.

ఆత్మలకు తండ్రియైన వానితో, మానవ ఆత్మలు అనుభవ పూర్వకమైన సహవాసము, పాత నిబంధనలో సాధ్యమైయున్నా, సాధారణంగా అది ఉనికిలో లేదు. అయితే, హృదయ మందు వ్రాయబడిన నిబంధనలో, "నేను వారి దేవుడనైయుందును వారు నా జనులై యుందురని" తండ్రి చెప్పినట్లు, క్రైస్తవులందరు ఆ గ్రహింపుతో జీవిస్తారు (2 కొరింథీ. 6:16b).

తనకును విధేయతతోకూడిన ఆత్మకును మధ్య ఎలాటి సన్నిహిత బాంధవ్యం ఉండాలని దేవుడు కోరుకున్నాడో, అది ప్రభువైన యేసుయొక్క ప్రార్థనలో కన్పిస్తుంది: "నీవు ఎల్లప్పుడును నా మనవి వినుచున్నావు" (యోహాను 11:42). ఇంద్రియ జ్ఞానంతో దేవుని ప్రసన్నతను అనుభవించలేడు గాని, "ఆయన ఎల్లవేళల సమీపంగా" ఉన్న సంగతిని ఎరిగిన క్రైస్తవుడు గ్రహించగలడు (ఫిలిప్పీ. 4:5b). ఈలాటి అనుభవము అతనికి ధైర్యము, సంతోషము, సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము కలిగిస్తుంది (ఫిలిప్పీ. 4:6, 7). ఇతరులతో ఉండని విధంగా దేవుడు తమతో నివసిస్తున్నట్టు విధేయులైన క్రైస్తవులు గుర్తిస్తారు (యోహాను 14:23). "దేవుని సొత్తయిన ప్రజలుగా" (1 పేతురు 2:9) వారు ఆయనకు చెందియున్నట్టు తండ్రి వారిని ప్రత్యేకంగా చూస్తున్నాడని వారు ఎరిగియుంటారు. "వారిని సహోదరులని" పిలవడానికి ప్రభువైన యేసు సిగ్గుపడడని కూడా వారు ఎరుగుదురు (హెబ్రీ. 2:11), మరియు తండ్రి వారికి తండ్రియని చెప్పుకొనడానికి కూడా సిగ్గుపడడు, ఎందుకంటే, ఆయన యిలా అన్నాడు, "నేను వారిలో నివసించి సంచరింతును, నేను వారి దేవుడనై యుందును, వారు నా ప్రజలైయుందురు" (2 కొరింథీ. 6:16; ప్రకటన 21:7 చూడు).

తండ్రియైన దేవుణ్ణి అందరికంటే మిన్నగా ఎరిగిన ప్రభువైన యేసు, నమ్మకమైన మానవాళికి – "మీ తల వెంట్రుకలన్నియు లెక్కింపబడి యున్నవి" అని అభయమిచ్చారు (మత్తయి 10:30). దేవుడు కొందరిని ఘనంగా ఎంచనవసరం లేదని తమాషాగా కొందరంటారు గాని, దేవుడు తన ప్రజలైనవారికి ప్రసాదించే సన్నిహితం, సహవాస బాంధవ్యం, భద్రత అనేవి ప్రభువైన యేసు పలుకులలో మనము గుర్తించవచ్చు.

## (దేవుడైన) యెహోవాను ఎరిగిన వారు

మూడవ వ్యత్యాసం ఏమంటే – క్రొత్త నిబంధనలో దేవుడైన యెహోవా అంటే ఎవరో ప్రతి ఒక్కరికి తెలుసు.

**సమూయేలు.** పాత నిబంధన క్రింద, జన్మనుబట్టి ఒక పసికూన దేవుని ప్రజలలో ఒకడయ్యాడు. ఉదాహరణకు, సమూయేలు హెబ్రీ తల్లిదండ్రులకు జన్మించాడు. అతని తల్లిదండ్రులిద్దరూ నిబంధన – సంబంధమైన ప్రజలే. అతనికి దేవుడైన యెహోవా ఎవరో తెలియకపోయినా, తలవని తలంపుగానే అతడు మోషే ధర్మశాస్త్ర నిబంధనలో పాలివాడై యుంటాడు. బాలుడైయుండగా, దేవాలయములో ఏలీయొక్క భద్రతకు అతడు విడిచిపెట్ట బడినప్పుడు, తన దేవుని గూర్చి అతడు బోధింపబడవలసినవాడై యున్నాడు. శిశువుల సభ్యత్వం పాత నిబంధనకు సంబంధించిన పద్ధతి, అయితే క్రొత్త నిబంధన క్రింద అది చెల్లదని దేవుడు ప్రత్యేకించి చెప్పాడు: "వారిలో చిన్నలు మొదలుకొని పెద్దలవరకు అందరును నన్ను తెలిసికొందురు" (హెబ్రీ. 8:11b).

**పెంతెకొస్తు దినము నాటి ప్రజలు.** దానికి తారతమ్యంగా, క్రొత్త నిబంధన ప్రారంభోత్సవ

సమయంలో ఏమి జరిగిందో చూడు: "అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి" (అపో. 2:41), అంతేగాని వారి పసిబిడ్డలు మాత్రం కాదు. క్రొత్త నిబంధనలోనికి అంగీకరింపబడినవారు తమ దేవుని ఎరిగినవారై, యేసు క్రీస్తును ప్రభువుగా స్వీకరించిన వారే (అపో. 2:36).

**ఫిలిప్పీ చెరసాల నాయకుడు.** ఫిలిప్పీలోని చెరసాల నాయకుడును అతని యింటివారును బాప్తిస్మము పొందిరి అని గ్రంథంలో చదువుతాం. ఆ యింటివారిలో పసిబిడ్డలెవరైనా ఉన్నట్టయితే, క్రొత్త, పాత నిబంధనల మధ్య చెప్పబడుతున్న మూడవ వ్యాత్యాసము సరికాదు, ఎందుకంటే, తమకు దేవుడెవరో పసివారు ఎరుగలేరు గనుక చెరసాల నాయకుని యింటివారందరు ప్రసంగాన్ని విన్నారని (అపో. 16:32), బాప్తిస్మము ద్వారా క్రొత్త నిబంధనలో భాగస్వాములయ్యారని, దేవునియందు విశ్వాసముంచినవారై యున్నారని చూస్తాం.

**ఉమ్మడి పద్ధతి కాదు.** క్రొత్త నిబంధన జాతీయమైనదో లేక కుటుంబ సంబంధమైనదో కాదని దేవుడు స్పష్టంగా తెలియజేశాడు. అయితే తీక్షణంగా, అది వ్యక్తిగతమైనది – పాపికి ప్రభువునకు మధ్య వ్యక్తిగతమైన బాంధవ్యంతో కూడినదైయుంది. క్రైస్తవ్యం ఆత్మసంబంధమైన ఉమ్మడి పద్ధతి కాదు.

## సంపూర్ణమైన పాపక్షమాపణ

క్రొత్త నిబంధన క్రింద అనుభవించే సంపూర్ణమైన పాపక్షమాపణను గూర్చిన జ్ఞానం క్రొత్తదనం యొక్క నాల్గవ అంశమైంది: "నేను వారి దోషములను క్షమించి వారి పాపములను ఇక నెన్నడును జ్ఞాపకము చేసికొనను" (యిర్మీయా 31:34b; హెబ్రీ. 8:12; 10:17లను చూడు).

### సిలువకు ముందు అసాధ్యమైనది

ప్రభువైన యేసు సిలువలో మరణించక ముందు, పూర్ణంగా పాపములు తీసి వేయబడడం అసాధ్యంగా ఉండేది. అది నిజమే, ఎందుకంటే, "రక్తము చిందింపకుండ పాపక్షమాపణ కలుగదనియు సామాన్యముగా చెప్పవచ్చు" (హెబ్రీ. 9:22). అయితే, "ఎడ్లయొక్కయు మేకలయొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము" (హెబ్రీ. 10:4). ప్రభువైన యేసు వచ్చి రక్తమును చిందించునని దేవుడు ఎరిగి, నీతిమంతుడైన హేబెలువంటి (మత్తయి 23:25), నమ్మకమైన జనుల పాపాల విషయమై జాగ్రత్త తీసుకొన్నారు. అయినా, హేబెలు అర్పించిన గొర్రెపిల్లయొక్క రక్తము అతని దోషారోపణను సంపూర్ణంగా తుడిచివేయలేదు; "లోక పాపమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల" రక్తం వైపే అది సూచిస్తుంది (యోహాను 1:29).

ధర్మశాస్త్రంలో క్షమాపణలేని, నరహత్య మరియు వ్యభిచారమనే పాపాలు దావీదునకు క్షమింపబడినట్టు నాతాను తెలియజేశాడు (2 సమూ. 12:13). మరలా, ప్రభువైన యేసు మృతినొందేవరకు పాపక్షమాపణ పరిపూర్ణం కానేరదు.

తన బాప్తిస్మానికి లోబడినవారికి పాపక్షమాపణ అనుగ్రహింపబడుతుందనే యోహాను యొక్క వాగ్దానం విషయంలో కూడా యిదే సత్యమౌతుంది (మార్కు 1:4). మన రక్షకుడైన

క్రీస్తు రక్తం చిందించబడేవరకు అవి గతించి పోకున్నా, వారు బాప్తిస్మం పొందినప్పుడు అవి తీసివేయబడిన వాటి క్రింద లెక్కించబడ్డాయి.

**సిలువ అనంతరపు వాస్తవం**

పెంతెకొస్తు దినంవరకు ప్రతి సంవత్సరం (ఏటేట) పాప జ్ఞప్తి జరుగుతునే ఉంది (హెబ్రీ. 10:3). నీతినిబట్టి దేవుడు మరచి పోలేకున్న మాట వాస్తవమేగాని, క్రొత్త నిబంధన అమలులోనికి వచ్చినప్పుడు, పరిపూర్ణమైన పాపక్షమాపణ తక్షణమే అనుభవిస్తారని ఆయన యిర్మీయాద్వారా వాగ్దానం చేశాడు. బాప్తిస్మం పొందిన సమయంలో గత పాపాలకు సంబంధించినంతవరకు నిరంతరమైన సంపూర్ణమైన శుద్ధి పొందినట్టు ఒకనికి అభయ మియ్యబడుతుంది (హెబ్రీ. 10:14). వాని పాపములను యికను ఎన్నడు జ్ఞాపకం చేసికోనని చెప్పిన అబద్ధమాడజాలని దేవుని వాగ్దానమందు అతడు ఆనందిస్తాడు. తీర్పు దినాన, బాప్తిస్మానికి ముందు తాను చేసిన తప్పుల విషయంలో అతడు లెక్క చెప్పనవసరం లేదు.

గతం గతించి పోయినట్టే గాని, బాప్తిస్మం తరువాత క్రైస్తవుడు ఏమి చేస్తాడో అది క్రొత్త నిబంధనలో యింకా ఉన్న సూత్రాలకు అనుగుణ్యంగా లెక్కించబడుతుంది. బ్రిడ్జి క్రిందికి కారిపోయిన నీటిని మరల తిరిగి తీసికొని రాలేనట్టే, గతంలోనిది మనుష్యుడు తిరిగి తీసికొని రాలేడు. బాప్తిస్మానికి ముందు అతని పాపాలు ఎర్రనివైయున్నా, బాప్తిస్మం తరువాత తన హృదయం ఉన్నివలె తెల్లగా చేయబడిందని క్రైస్తవుడు ఆనందిస్తాడు (యెషయా 1:18 చూడు). అతడు ఎన్నడు పాపము చేయని వానివలె దేవుడతనిని చూస్తాడు. క్రొత్త పాత నిబంధనలలోని నాల్గవ వ్యాత్యాసము, క్రొత్తదనం యొక్క నాల్గవ పరిధి–పవిత్రత, అభయము, సంతోషము, మహిమ, ఐశ్వర్యం అనేవి పాపి యొక్క ఆత్మకు తెస్తుంది.

## ముగింపు

తనతో దేవుడు చేసిన క్రొత్త నిబంధన విషయంలో ప్రతి క్రైస్తవుడు ఆనందించాలి. సిలువలో మేకులతో కొట్టబడడంతో పాత నిబంధన దినములు గడిచిపోయాయి. ప్రభువైన యేసు క్రీస్తు యొక్క కడపటి వీలునామా మరియు నిబంధనతో నూతన దినపు దీవెనలు, దేవునితో సహవాస సంబంధాలు నెలకొల్పబడ్డాయి.

---

సూచనలు

[1]యథార్థవంతులైన కొందరు క్రైస్తవులు త్రోవతప్పిన, హృదయంలేని, వేషధారణతో కూడిన చట్ట బంధత్వం యొక్క నవ ఉదాహరణలను (మత్తయి 15:8 చూడు), పౌలు యొక్క లేఖన భాగాలలో కొన్నింటిని (రోమా 6:14, అయితే రోమా 3:27; 8:1) తప్పుగా లెక్కించి, క్రైస్తవ్యంనుండి సమస్తమైన చట్టాన్ని నెట్టివేశారు. ఈ దృక్పథము "చట్టబద్ధమైన" దేనినైనా తప్పుగా భావించేలా వారిని నడిపించింది. అలా చేయడంలో, దేవుని చట్టానికి నీతిగల, హృదయపూర్వకమైన విధేయతను వారు గుర్తించలేకపోయారు – అత్యున్నతమైన భావంలో అది చట్ట బంధత్వమే ఔతుంది (2 తిమోతి 2:5). "ధర్మవిధి" (*torah*) అనే పదాన్ని యిర్మీయా 31:31–34 ఉపయోగిస్తూ, పాతదానిలోనుండి దానిని క్రొత్తదానిలోనికి తీసికొని పోయింది. పాతదానికి భిన్నంగా క్రొత్త నిబంధన యొక్క క్రొత్తదనం ఉన్నా, ఈ క్రొత్తదనం "చట్టం" లేనిది కాదు. ఆయన ధర్మవిధిని అనుసరించాలనేది రెండింటిలోను కన్పిస్తుంది. పాత నిబంధనలో ఆ చట్టాన్ని ఇశ్రాయేలీయులు అనుసరించాలి, క్రొత్త నిబంధనలో దీనికి సంబంధించిన చట్టాన్ని క్రైస్తవులనుసరించాలి; క్రైస్తవులు చట్టబద్దులు కాకుండా లేరు (గలతీ. 6:2; 1 కొరింథీ. 9:21; యాకోబు 1:25; 1 యోహాను 3:4; హెబ్రీ. 8:10 చూడు).